సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 13, ఏప్రిల్ 2025 పేజీలు - 8

# నల్గొండ జిల్లా కేంద్రంలో వ్యక్తి దారుణ హత్య




నల్గొండ, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా కేంద్రంలో శుక్రవారం అర్ధరాత్రి ఒక వ్యక్తిని అతి దారుణంగా హత్య చేశారు. దీంతో ఉలిక్కిపడ్డ నల్లగొండ పట్టణ ప్రజలు అతి కిరాతకంగా నరికి హత్య చేసిన గుర్తుతెలియని దుండగులు అని తెలుస్తుంది. టూ టౌన్ పోలీస్ స్టేషన్ కూతవేటు దూరంలోనే మర్డర్ జరిగింది. రామగిరిలోని గీతాంజలి కాంప్లెక్స్ మణికంఠ లేజర్ కలర్ ల్యాబ్ ఓనర్ సురేష్(37)ను గుర్తు తెలియని దుండగులు మాస్కులతో వచ్చి వేట కత్తులతో దాడి చేశారు. గుండెల్లో పొడిచి మెడ పైన వేట కత్తులతో దాడి చేయగా దాడిని తప్పించుకునే ప్రయత్నం చేసినా సురేష్‌ను వదలలేదు. ఈ హత్యకు కుటుంబ కలహాలు, పాత కక్షలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో టూ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకుని సిసి ఫుటేజ్‌లను డిఎస్పి శివరాం రెడ్డి పరిశీలించారు. వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని పోలీసులు పేర్కొంటున్నారు.

# నల్గొండ జిల్లాను వ్యవసాయ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




*నల్గొండ జిల్లా బ్యూరో*

నల్గొండ జిల్లాను వ్యవసాయ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఇక్కడి వాతావరణం, నీటి వసతులు, నూతన పంటల సాగు, వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని నల్గొండను వ్యవసాయ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, త్రిపురారం మండలం, కంప సాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఫాక్స్ నట్ మఖాన ప్రయోగాత్మక సాగును ప్రారంభించారు. రైతులు బాగుపడేందుకు ఒకే పంట పై ఆధారపడకుండా పంట మార్పిడి దిశగా వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఒకే పంటను సాగు చేయడం వల్ల కరువు లేదా తెగులు వంటివి సోకినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోతారని, అలా నష్టపోకుండా పంటల మార్పిడి పాటించినట్లయితే ఎక్కువ లాభాలు వచ్చేందుకు అవకాశం ఉందని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని సాధారణ పంటలు కాకుండా కొత్తరకం పంటలు సాగు చేయాలన్న ఉద్దేశంతో జిల్లా నుండి 4 వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల బృందాన్ని గత మార్చిలో బీహార్ రాష్ట్రంలోని దర్భంగ మఖాన స్టేషన్ పంపించడం జరిగిందని, ఈ బృందం అక్కడ మఖాన సాగు గురించి విత్తనం మొదలుకొని పంట కోత వరకు అన్ని విషయాలను అధ్యయనం చేసి ఇక్కడి రైతులతో వారి అనుభవాలను పంచుకున్నారని తెలిపారు. నల్గొండ జిల్లాలో మఖాన సాగులో భాగంగా ప్రయోగాత్మకంగా కంప సాగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రంలో ముందుగా ఒక ఎకరం విస్తీర్ణంలో మఖాన సాగును చేసేందుకు నిర్ణయించడం జరిగిందని, ఇందుకు 10 కిలోల విత్తనం వాడడం జరుగుతున్నదని, రెండు, మూడు నెలల్లో ఈ విత్తనం ఒక ఎకరం క్షేత్రానికి తరలించనున్నట్లు తెలిపారు. పూర్తి సాంకేతికంగా పండించనున్న మఖాన సాగులో భాగంగా కంపసాగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రంతో పాటు, కట్టంగూర్ రైతు ఉత్పత్తి సంస్థ ఆధ్వర్యంలో 3 ఎకరాలలో, నకిరేకల్ నియోజకవర్గంలో 2 ఎకరాలు, కొండమల్లేపల్లిలో 4 ఎకరాలలో మఖాన సాగును చేపట్టనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అయితే చాలామందికి మఖాన సాగు బీహార్ లాంటి రాష్ట్రంలో మాత్రమే వాతావరణం అనుకూలంగా ఉంటుందని, నల్గొండ జిల్లాలో వాతావరణం అనుకూలంగా ఉంటుందా? లేదా? అనే అపోహలు ఉన్నాయని, వీటిన్నింటిని పక్కనపెట్టి నూతన పంటల సాగుపై చర్యలు తీసుకోవడంలో భాగంగా తాము తొలిమెట్టు ఎక్కినట్లుగా భావిస్తున్నామన్నారు. ప్రయోగాత్మకంగా చేపడుతున్న ఈ మఖాన పంటలో భాగంగా 60 శాతం పంట దిగుబడి వచ్చినా ఇక్కడే మఖాన ప్రాసెసింగ్ యూనిట్‌ని ఏర్పాటు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. అలాగే కట్టంగూరు రైతు ఉత్పత్తి సంస్థ సహకారంతో మహిళా బజార్లు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. నల్గొండ జిల్లా సాధారణ పంటలతో పాటు, వివిధ రకాల కొత్త పంటలను సాగు చేసేందుకు ఇక్కడ వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని, వాతావరణంతో పాటు, మరిన్ని నీటి పారుదల సౌకర్యాలు రానున్నాయని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని నల్గొండను వ్యవసాయ హబ్‌గా తీర్చిదిద్దేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునీకరణను రైతులు అనుసంధానం చేసుకొని నూతన వంటలు పండించేందుకు కొత్త వంగడాలను పండించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే వ్యవసాయంలో వస్తున్న నూతన పద్ధతులపై రైతులకి కంప సాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం తో పాటు, కొండమల్లపల్లిలో ఉన్న కెవికె క్షేత్రస్థాయి ప్రదర్శనలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాయని, జిల్లా యంత్రాంగం తరఫున ఇకపై క్షేత్రస్థాయిలో సందర్శనలు ఏర్పాటు చేస్తామన్నారు. ఆర్గానిక్ వ్యవసాయంపై ఎక్కువ మంది రైతులు ఆసక్తి చూపుతున్నందున ఆర్గానిక్ వ్యవసాయంపై అవకాశాలు, ముఖ్యంగా కూరగాయలు, బత్తాయి, నిమ్మ మిగతా 2లో

# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణ కోసం ఉద్యమించాలి

## ఉజ్జినీ రత్నాకర్ రావు




*నల్గొండ జిల్లా బ్యూరో*

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణ కోసం ఉద్యమించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉజ్జినీ రత్నాకర్ రావు పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండ ఫంక్షన్ హాల్‌లో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా 7 వ మహాసభలో అయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు ఈరోజు సమస్యల నిలయముగా మారిందని ఆరోపిం చారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటియుసి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. గత కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆన్లైన్లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో గత ఆరు నెలలుగా కార్మికులను ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయక పోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదని అన్నారు. సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు మెడికల్ చెకప్‌ల పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడి పై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాల వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సంక్షేమ బోర్డును ఎత్తి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని దాని రక్షించుకోవాల్సిన బాధ్యత కార్మికుల పై ఉందని అన్నారు. కార్మిక వ్యతిరేక విధాలు తిప్పికొట్టేందుకు పోరాటాలు తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటు పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ నిజమైన కార్మికులు లబ్ధి పొందే విధంగా లేబర్ డిపార్ట్మెంట్ వారు చర్యలు మిగతా 2లో

# నిత్య కళ్యాణంలో పాల్గొన్న భక్తులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహస్వామి పుణ్యక్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు, కళ్యాణంతో పాటు, సుదర్శన నరసింహ హోమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హోమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి తొమ్మిది గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

# బార్ అసోసియేషన్ పాలకవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే పద్మావతమ్మ



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ బార్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి శనివారం క్యాంపు కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డితో పాటు పాలకవర్గం మొత్తాన్ని ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి సారథ్యంలో బారాసోసియేషన్ ఎన్నో సమస్యలు పరిష్కరిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గంతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# చెస్ సమ్మర్ క్యాంపును ప్రారంభించిన సబ్‌కలెక్టర్



మిర్యాలగూడటౌన్, మేజర్ న్యూస్ : చదరంగం క్రీడతో మేధస్సు పెరుగుతుందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి అన్నారు. శనివారం పట్టణంలోని రెడ్డికాలనీలో ఎస్‌బీఐ,ఏడిపి బ్యాంకు సమీపంలో ఇంటర్నేషనల్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ ఆధ్వర్యంలో నడుస్తున్న డైమండ్ చెస్ అకాడమి చెస్ సమ్మర్ క్యాంపును నారాయణ్ అమిత్ ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జవహర్‌లాల్, లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ కార్యదర్శి, డైమండ్ నేత్రనిధి వ్యవస్థాపకులు లయన్ శ్రీనివాస్,మాశెట్టి గీత పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగే తోడ్పాటు హర్షణీయం

## – హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మహిళలు ఆర్థికంగా,స్వతంత్రంగా ఎదిగేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పాటు అందిస్తాయని హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, టిటిడి మాజీ సభ్యులు సాముల రాంరెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని పెంచికల్‌దిన్నె గ్రామంలో కృష్ణకుమారి ట్రస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని వర్గాల ప్రజల సౌకర్యార్థం స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు, మహిళలు ఆర్థిక స్వావలంబన కోసం శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్న ట్రస్ట్ సేవలను కొనియాడారు. ఈ అవకాశాన్ని ప్రతి గృహిణి సద్వినియోగం చేసుకుని స్వతంత్ర ఆదాయాన్ని పెంపొందించుకునే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. తన వంతు సహకారంతో పాటు ప్రభుత్వపరంగా అందించే సహకారాలకు తన తోడ్పాటు ఎల్లవేళలా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు, మాజీ గ్రామసర్పంచ్ సుంకర క్రాంతికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నారపరాజు శ్రీనివాసరావు, నెట్టె సత్యనారాయణ, కుక్కడపు బాలకృష్ణ, అంబటి శ్రీనివాస్‌రెడ్డి, నందిగామ రత్నకుమార్, సుంకరప్రదీప్తి, అరిబండి సావిత్రి, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా మహనీయుల జయంతి ఉత్సవ వేడుకలు



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మహనీయులు మహాత్మజ్యోతిరావుపూలే,రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ల జయంతి ఉత్సవాల వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం బట్టు మధు ఉపాధ్యాయులు పూలే, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులు అంబేద్కర్ జ్ఞానానికి ప్రత్యేకంగా ప్రపంచం చేత కీర్తించబడ్డార న్నారు. అంబేద్కర్ సేవలను కొనియాడారు. జ్యోతిరావుపూలే స్త్రీలకు, బడుగు, బలహీనవర్గాల వారి చదువు కొరకు పాఠశాలలను నెలకొల్పి వారి ఉన్నతికి బాటలు వేశారని, దేశానికి పూలే అందించిన సేవలు చిరస్మరణీయ మన్నారు. మహనీయుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు చదువులో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబాబు,సైదులు,జానకిరాములు, అన్నపూర్ణ, నరసింహారావు, మాధవి, భానుమతి, కొణతం వెంకటరెడ్డి, నాగమణి,బాలు, రామ్మూర్తి, కట్ట శ్రీనివాస్‌రెడ్డి,శ్రీనివాసరావు, నగేష్, విజయలక్ష్మి,సరస్వతీ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లాను వ్యవసాయ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయి

(మొదటిపేజీ తరువాయి)

వంటివి పండించేందుకు తక్కువ ఎరువుల వినియోగం, ఎక్కువ దిగుబడులు సాధించేందుకు రైతులను క్షేత్రస్థాయి అధ్యాయానికి పంపిస్తామన్నారు. అలాగే కొండ మల్లేపల్లిలో బత్తాయి, నిమ్మ శాస్త్రీయ పరంగా అధిక దిగుబడుల సాధనకు పరిశోధన చేస్తున్నారని, రైతులు వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంప సాగర్‌లో ఉన్న వ్యవసాయ పరిశోధన క్షేత్రం దేశంలోఎక్కడా లేనివిధంగా లక్ష తొమ్మిది వేల క్వింటాల్ల నూతన విత్తన ఉత్పత్తిని చేపడుతున్నదని, ఎంతోమంది విద్యార్థులను చదివిస్తున్నదని అన్నారు .రైతులు వరి పైనే కాకుండా ఆరుతడి, ఉద్యాన పంటలపై దృష్టి సారించాలని, ముఖ్యంగా వాణిజ్య పంటలపై దృష్టి పెట్టాలన్నారు. ఉదాహరణకు జామ పంటతో కిలో 300 రూపాయల వరకు ఆదాయం అర్జించే అవకాశం ఉందని, రైతులు పంటలకు సంబంధించి కొత్త ప్రయోగాలు చేయాలని వారంతకు వారే ప్రయోగాలు చేయకుండా శాస్త్రీయ పద్ధతిలో చేయాలని, ఇందుకు కంప సాగర్, కొండమల్లేపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రాల సహకారం తీసుకోవాలని చెప్పారు. మిర్యాలగూడ ప్రాంతం కాలువల కింద సేద్యం చేస్తున్నారని, రెండో పంటకు కూడా ప్రభుత్వం నీరు ఇస్తున్నదని, అయితే వీటిని ఊరికే ఉపయోగించుకోకుండా వివిధ రకాల కొత్త పంటలను పండించేందుకు రైతులు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు .అయితే కొత్త పంటలు పండించడం వల్ల వచ్చే దిగుబడిని మార్కెట్ చేసుకునేందుకు రైతుల సందేహాల పరిష్కారంలో భాగంగా రైతు ఉత్పత్తిదారుల కేంద్రాలతో మాట్లాడి రైతు బజార్లు, ఆర్గానిక్ బజార్లను ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ శాసనసభ్యులు, కట్టంగూర్ రైతు ఉత్పత్తిదారుల కేంద్రం అధ్యక్షులు నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం ,మహిళల సాధికారత పట్ల మక్కువ చూపుతున్న జిల్లా కలెక్టర్ వ్యవసాయంలో కొత్త పద్ధతులు తేవడంతో పాటు, మఖాన సాగుకు బీహార్ ఉత్తరప్రదేశ్ కు జిల్లా శాస్త్రవేత్తలను పంపించి ఇక్కడ పండించేందుకు చర్యలు తీసుకోవడం సంతోషకరమన్నారు. కంప సాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ప్రాథమికంగా మఖాన సాగును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. రైతులు వరి పైన ఆధారపడకుండా, బహుళ పంటలు పండించాలని, మన ప్రాంతంతో పాటు, దేశంలో ఉన్న వివిధ రకాల పంటలను ఆహ్వానించాలని, కొత్త పంటలు, వంగడాలను పండించాలన్నారు. ముఖ్యంగా మఖానాకు సంబంధించి మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, 250 గ్రాముల పాకెట్ 300 రూపాయలకు అమ్ముతున్నారని, ఈ మఖాన షుగర్ పేషెంట్లకు బాగా ఉపయోగపడుతుందని, ఆహారపు అలవాట్ల వల్ల షుగర్‌ను తగ్గించుకోవచ్చని, ముఖ్యంగా మనం ఆచరించే పద్ధతులు, ఆహారపు అలవాట్ల వల్ల వయసును పెంచుకునే ఆస్కారం మనిషికీ ఉందని, కట్టంగూరు రైతు ఉత్పత్తి కేంద్రం ద్వారా 3 ఎకరాలలో మఖాన సాగుకు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. వ్యవసాయ శాఖ జిల్లా అధికారి శ్రవణ్, ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి, కంప సాగర్ హెడ్ లింగయ్య, వ్యవసాయ శాస్త్రవేత్తలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కంప సాగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రంలో పంటలను పరిశీలించారు. అంతేకాక మొక్కలు నాటి, మఖాన సాగు విత్తనాలను వ్యవసాయ క్షేత్రంలో చల్లారు.

# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణ కోసం ఉద్యమించాలి

(మొదటిపేజీ తరువాయి)

తీసుకోవాలని అన్నారు. అర్హత లేని వారందరూ కూడా లేబర్ కార్డులు తీసుకోవడం వల్ల సంక్షేమ బోర్డు నిధులు దుర్వినియోగం అవుతున్నాయని ఆరోపించారు బోగస్ కార్డుల పై సమగ్ర విచారణ జరిపించి వాటిని తొలగించాలని లేబర్ అధికారులను కోరారు. ఈనెల 21 22 తేదీల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరిగే రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనే వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు కేఎస్ రెడ్డి ధోటి వెంకన్న, జిల్లా నాయకులు గుండె రవి రేవెల్లి యాదయ్య , కే నాగిరెడ్డి అలమోని మల్లయ్య బెల్లం శివయ్య ఈదరాములు రామలింగయ్య శ్రీను దేవయ్య, లక్ష్మీ నరసయ్య నాగార్జున మనీ, గీత పని వాళ్ళ సంఘం జిల్లా కార్యదర్శి పబ్బు, వీరస్వామి, నరేందర్, వెంకన్న, అంకారావు, బిక్షం మధు, జెల్ల శ్రీను పాల్గొన్నారు.

# యువత కొత్త ఆలోచనలు చేద్దాం

## దేశ అభివృద్ధిలో పయనిద్దాం

## డాక్టర్ చావా రాజ్ కుమార్




భువనగిరి, మేజర్‌న్యూస్ : యంగ్ ఇండియా యంగ్ లీడర్‌షిప్ శనివారం సాయంత్రం భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలో ఎంజెపిటిబిసిఆర్ డిగ్రీ కళాశాలలో యంగ్ ఇండియా యంగ్ లీడర్‌షిప్ వన్‌స్టాప్ సొల్యూషన్ ఫర్ యూత్ ఎన్జీవో ఆర్గనైజేషన్ 9వ సమావేశం జరిగింది. దీనిలో భాగంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చావా రాజ్ కుమార్ మాట్లాడుతూ లీడ్ టుడే చేంజ్ టూ మారో అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న సంస్థ, యువత మీలో కొత్త ఆలోచనలు చేద్దాం దేశ అభివృద్ధిలో పయనిద్దాం. మీ ఆలోచనలు సకారం చేసే ఇది ఒక చర్చవేదిక యంగ్ ఇండియా యంగ్ లీడర్‌షిప్ నూతన ఆశయం, ఆలోచనతో మా ముందుకు రండి మీ ఆశయానికి మేము దిక్సూచి అవుతాం అని అన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ సుధగాని మహేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ యువత దేశ అభివృద్ధికి భవిత, యువతలో ఉన్న కొత్త ఆలోచనలు దేశ అభివృద్ధికి సోపానాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిగ్రీ అధ్యాపకులు సాయి చంద్ మాట్లాడుతూ జీవితంలో విజయం సాధించాలంటే కొత్త ఆలోచన మార్గాన్ని ఎంచుకోవాలి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రిన్సిపల్ జె.స్వప్న, వైస్ ప్రిన్సిపల్ పి.నరేష్, గారువైస్ చైర్మన్ అంబోజు మల్లేశం, జాయింట్ సెక్రెటరీ యేంపల్ల కొండల్ రెడ్డిసార్, అధ్యాపకులు మహేష్, హేమలత, స్వాతి, నరసింహ, కృష్ణ సార, ట్రెజరీ వెంకట్ రాజు గౌడ్ సార్, జాయింట్ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, శ్రవణ్ రెడ్డి, సంపత్ కుమార్ గౌడ్, శ్రవణ్ కుమార్ విద్యార్థులు ప్రవీణ్, కరణ్ అనిల్ అరవింద్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలను కలిసిన బిజెపి నాయకులు

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో గావ్ చలో, బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా శనివారం బిజెపి నాయకులు ఉపాధి హామీ కూలీలను కలిశారు. ఇన్చార్జి పోచం సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ ఉపాధి హామీ కూలీలకు నూతనంగా పెంచిన 307 వేతనాన్ని ఉపాధి హామీ కూలీలకు తెలియపరచడంతోపాటు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను వారికి తెలిపారు. అనంతరం స్వచ్ఛభారత్ లో భాగంగా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ పరిసర ప్రాంతాల్లో శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంటి సతీష్, కొంపెల్లి గణేష్, నాయిని ఉపేందర్, సుతార వెంకన్న, లేలల బాల నర్సయ్య పాల్గొన్నారు.

# చైత్ర పౌర్ణమి పురస్కరించుకుని శ్రీ స్వామివారికి తెప్పోత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దివ్య దేవాలయంలో చైత్ర పౌర్ణమి పురస్కరించుకుని శనివారం శ్రీ స్వామివారికి తెప్పోత్సవం అనగా ఉడిపోత్సవం నిర్వహించడం జరిగినది. ఆ శ్రీమన్నారాయణుని చేరడానికై ఈ సంసార సాగరాన్ని దాటడానికి భక్తి అనే నావని పట్టుకొని అవతలి ఒడ్డుకు చేరి ముక్తిని పొందుతాము అని సూచించేదే ఈ తెప్పోత్సవం. ఈ మహోత్సవములో దేవాలయ అర్చకులు, వేద పండితులు, అధ్యాపకులు, వంశ పారంపర్య చైర్మన్, అధికారులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషన్ పక్వాడ కార్యక్రమం



తుంగతుర్తి మేజర్ న్యూస్ ః మండల పరిధిలోని బండరామారం గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ ఆకారపు పూలమ్మ పోషణ మాసం సందర్భంగా తల్లులకు పిల్లల పోషణం, గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ అంగన్‌వాడీ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఆకు కూరలు, కూరగాయలు తింటే రక్తహీనతను నివారించవచ్చని తెలియజేస్తూ పోషణ మాసం ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రతి ఒక్క మహిళలు, రాగులు, సజ్జలు, కొర్రలు, మొదలగు తృణ ధాన్యాలలో ఐరన్ పిండి పదార్థాలు అధికంగా లభిస్తాయని తెలిపారు. చిరుధాన్యాలను తప్పనిసరిగా మహిళలందరు స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు ఉమారాణి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు గీత, అంగన్‌వాడీ ఆయా పద్మ, చిన్నారులు పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్ వ రల్డ్ రికార్డులో 31 మంది చిన్నారుల స్థానం

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ ః పట్టణానికి చెందిన సిరిమువ్వ నాట్యాలయ చిన్నారులు నృత్యంలో గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డులో 31 మంది చిన్నారులు స్థానం సంపాదించారు. సిరిమువ్వ నాట్యాలయ గురువు కలకొండ రాము ఆధ్వర్యంలో 2023 డిసెంబర్‌లో హైదరాబాద్ గచ్చిబౌలిలో కూచిపుడి మహాబృందం నాట్యంలో 4218 మంది నాట్యకారుల



ప్రదర్శనలో పట్టణానికి చెందిన చిన్నారులు ప్రదర్శించారు. హైదరాబాద్ లోని తెలంగాణ పరిషత్‌లో జరిగిన సభలో ప్రముఖ నాట్య గురువు పసుమర్తి శేషుబాబు, వేదాంతం వెంకటశర్మ, సీరియల్ నటి జ్యోతిరెడ్డి చేతుల మీదుగా చిన్నారులకు, గురువుకు గిన్నిస్ బుక్ రికార్డు సర్టిఫికెట్లను శనివారం అందచేశారు. మిర్యాలగూడ డివిజన్ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు అలుగుబెల్లి వెంకట్ చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు.


# ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్ఐ సతీష్ రెడ్డి

## ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్స్ వేయించిన పోలీస్




హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా మండల పరిధిలోని పాలెం గ్రామం, మెయిన్ రోడ్డు పై ఉన్న వజ్ర తేజ రైస్ మిల్లు వద్ద పోలీసు ఆధ్వర్యంలో ట్రాక్టర్ లకు రెడియం స్టికర్స్ వేయడం జరిగినది. గత 2 రోజుల క్రితం ఎటువంటి సిగ్నల్ లేనందున కనగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో, ఇద్దరు వ్యక్తులు ఒకే ట్రాక్టర్‌కు గుద్దుకొని చనిపోవటం జరిగింది. డ్రైవర్లకు, ఓనర్లకు, యువకులకు రోడ్డు మీద ఏ విధంగా ప్రయాణం చేయాలి, పోలీస్ వాళ్ళు ఇచ్చిన సూచనల మేరకు తగు జాగ్రత్తలు తీసుకొని వెళ్లాలని, అందరికీ అవగాహన చేసుకుని ప్రాణాపాయం నుండి కాపాడుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్ రెడ్డి, ఐడి పార్టీ శ్రావణ్ కుమార్ పోలీస్ సిబ్బంది, యువకులు, ఓనర్లు, డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ జర్నలిస్టుగా ఉగాది పురస్కారం అందుకున్న ఎస్.ఎన్.చారి




మోత్కూర్, మేజర్‌న్యూస్ : తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఉత్తమ జర్నలిస్టుగా ఎంపికైన మోత్కూర్‌కి చెందిన సీనియర్ జర్నలిస్టు ఎస్ఎన్.చారి ఉగాది పురస్కార అవార్డును అందుకున్నారు. శనివారం విజయవాడలోని తుమ్మల పల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో ముఖ్య అతిథి సుప్రీంకోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి ఎన్ వి రమణ చేతుల మీదుగా అందుకున్నారు. ఉభయ రాష్ట్రాల్లో 34 విభాగాల్లో 100 మంది జర్నలిస్టులు ఎంపిక కాగా సామాజిక బాధ్యత, భద్రత విభాగంలో తొలి అవార్డును ఎస్ ఎన్ చారి అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేడవరపు రంగ నాయకులు, గౌరవ అతిథి ప్రముఖ సినీ నిర్మాత కంచర్ల అచ్యుత రావ్,ఆబ్ స్టా దర్బార్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అత్తా నిజాం బాబా, ఈదా స్పందన ఫౌండేషన్ చైర్మన్ ఈదా శ్యాముల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ నిబంధనలకు విరుద్ధంగా విగ్రహం పెట్టిన వారి పై చర్యలు తీసుకోవాలి




మర్రిగూడ, మేజర్‌న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మండలంలోని మేటిచందాపురం గ్రామంలో మెజార్టీ సభ్యులు దళిత సంఘాలు సైతం గ్రామం నడిబొడ్డున దేశానికి దిక్సూచిగా నిలిచిన బాబా సాహెబ్ విగ్రహాన్ని ప్రతిష్టించాలని గత నెలలో మెజార్టీ సభ్యులు నామాపురం మాజీ ఎంపిటిసి ఊరిపక్క సరిత నాగేష్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. అదే గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ముందు అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కోసం మాజీ సర్పంచ్ ప్రసన్న రవి దిమ్మను ఏర్పాటు చేశారు. దేశానికి దిశా దశ నిర్దేశం చేసిన మహనీయుని విగ్రహం ఒకే కాలనీకి ఊరి చివర కాకుండా ఊరి మధ్యలో ఉండాలన్నది మెజార్టీ సభ్యుల తీర్మానం. విషయం కాస్త జిల్లా కలెక్టర్ దగ్గరికి వెళ్లడంతో ప్రభుత్వ పాఠశాల ముందు నిర్మించ తలపెట్టిన విగ్రహానికి అనుమతి లేదని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం మేటిచందాపురానికి తాసిల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి ,ఎంపీ ఓ రవికుమార్, సంబంధిత పంచాయతీ కార్యదర్శి అక్కడికి వెళ్లి ఇక్కడ విగ్రహానికి అనుమతి లేదని పంచాయతీ కార్యదర్శి ద్వారా మాజీ సర్పంచ్ జంగిలి లక్ష్మీ ప్రసన్న రవికు నోటీసులు జారీ చేశారు. అదేరోజు రాత్రి ఎవరూ లేని సమయంలో ఆ మహనీయుని విగ్రహాన్ని ప్రతిష్టించడం విభిన్న చర్చలకు తావిస్తోంది. జిల్లా కలెక్టర్ ఆదేశాలను పక్కన పెట్టిన మాజీ సర్పంచ్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని నామాపురం మాజీ ఎంపిటిసి ఊరిపక్క సరిత నాగేష్, జిల్లా పోలీస్ అధికారులకు, కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

## యాదగిరిపల్లి చౌరస్తాలో

# రోడ్డు పనులను ప్రారంభించిన అయిలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణం యాదగిరిపల్లి చౌరస్తాలో రోడ్డు బాగో లేక కొన్ని రోజులుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని చూసి శుక్రవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడి వెంటనే శనివారం ఉదయం రోడ్డు మరమ్మతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల, టౌన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. రోడ్డు మరమ్మతులు, ప్రారంభించి నందుకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బత్తుల సత్యనారాయణ యాదవ్ అంతిమ యాత్రలో పాల్గొన్న కట్టెబోయిన అనిల్ కుమార్

హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గం మండల కేంద్ర వాస్తవ్యులు బి.సి సంఘం సీనియర్ నాయకులు బత్తుల సత్యనారాయణ యాదవ్ అనారోగ్యంతో మరణించటం జరిగింది. అట్టి విషయాన్ని తెలుసుకొని శనివారం పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, నివాళులర్పించి అంతిమ యాత్రలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎ.కె.ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు అడ్వకేట్ కట్టబోయిన అనిల్ కుమార్, మాట్లాడుతూ సీనియర్ నాయకులుగా బి.సి సమాజానికి చేసిన సేవలను స్మరించుకోవడం జరిగినది.

# గావ్ చలో బస్తి చలో



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని 6, 9వ బూతులలో గావ్ ఛలో, బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా పట్టణ బిజెపి అధ్యక్షురాలు చాడ మంజలా రెడ్డి, ఇంచార్జి,అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బిజెపి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణ ఇంచార్జి కూరాకుల వెంకన్న మాట్లాడుతూ బూత్ కమిటీ సభ్యులకు పార్టీ స్పష్టమైన పనులను అప్పగించిందని, కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొణతం నాగార్జున రెడ్డి, గౌరు శ్రీనివాస్, 6వ బూత్ అధ్యక్షుడు అన్నెపు సత్యనారాయణ, 9వ ఇంచార్జి మరాఠి అంజయ్య,జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎడ్ల రాము , పట్టణ నాయకులు చేకూరి మల్లేశం, ముత్తినేని తిరుమలేశ్, కందుకూరి ప్రకాష్, జినుకల దశరథ, బీసు మధు, టంగుటూరు వెంకన్న, పురుగుల క్రిష్ణ, తీగల శ్రీధర్, మాసిరెడ్డి, బాలస్వామి, రాములు, విజయలక్ష్మి, సోమేశ్వరి, మంజుల, జయమ్మ నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** మునుగోడు మండలంలోని చల్మడ, కల్వకుంట్ల, చోల్లేడు గ్రామాలలో



గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా అంగన్ బడి, దేవాలయం, సందర్శించినారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబల్ల జానయ్య ఆధ్వర్యంలో అంగన్వాడి, స్వచ్ఛభారత్, ఆంజేయనేయ దేవాలయంలో పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీలు నెరవేర్చలేదని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమంలో చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట్ల తాజా మాజీ సర్పంచ్ పగిళ్ళ బిక్షం, నియెజకవర్గ ప్రచార కార్యదర్శి బండారు యాదయ్య,మండల ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్ గౌడ్, ఏర్పుల క్రాంతి కుమార్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్, ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నెల్లికంటి రమేష్, మండల నాయకులు పోలే వెంకటేశ్వర్లు, కట్కూరి నరేందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ని పదవ వార్డ్ అంబేద్కర్ నగర్ లో "గావ్ చలో.. బస్తీ చలో అభియాన్" కార్యక్రమాన్ని బిజెపి జిల్లా నాయకులు చికిలం మెట్ల అశోక్ ఆధ్వర్యంలో శనివారం శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయం లో కాలనీవాసులు దాసరి బిక్షం, తీగల శివతో కలిసి, బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వచ్ఛతా అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలకు చెందిన లబ్ధిదారుల మహిళలను కలిసి వాళ్లతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో గత పది సంవత్సరాల కాలంలో "వికసిత్ భారత్" దిశగా ప్రయాణం చేస్తున్నటువంటి విషయాలను బిజెపి జిల్లా నాయకులు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్, కన్నెబోయిన మహాలింగం యాదవ్ బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి, బిజెపి జిల్లా నాయకులు, జయారపు రామకృష్ణ, పల్లె వెంకన్న గౌడ్, బెల్లి నరేష్ ,నరాముల లక్ష్మీ నరసింహ స్వామి, మహిళలు పాల్గొన్నారు.



# నేడు చండూరు మార్కెట్ కమిటీ పాలక వర్గ ప్రమాణ స్వీకారం

## – మునుగోడు నుంచి ఒక చైర్మన్ నలుగురు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం

## – అభినందనలు తెలిపిన పలువురు కాంగ్రెస్ నాయకులు





మునుగోడు, మేజర్‌న్యూస్ : చండూరు మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం ఆదివారం సాయంత్రం 4 గంటలకు చండూరు మార్కెట్ యార్డు నందు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని పేర్కొన్నారు. చండూరు మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చండూరు మార్కెట్ కమిటీ పాలక వర్గ ప్రమాణ స్వీకారానికి మునుగోడు నుంచి చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా దోటి నారాయణ, డైరెక్టర్లుగా కుంభం చెన్నారెడ్డి, మహమ్మద్ హైమద్, ఉప్పర బోయిన నరసింహ, సీపీఐ పార్టీ నుంచి బొమ్మరబోయిన మంగమ్మ, ప్రమాణ స్వీకారం చేస్తున్నట్లుగా తెలిపారు ఈ సందర్భంగా మునుగోడు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రమాణ స్వీకారం చేయబడుతున్న చైర్మన్‌తో పాటు డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

# మోడీ సర్కార్ తీసుకొచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలి



చిట్యాల, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రజలకు నూటికి 70 శాతం మందికి ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టబెట్టడం కోసం కేంద్రంలోని బిజెపి మోడీ సర్కారు వ్యవసాయ రంగంలో సవరణల పేరుతో రైతాంగానికి నష్టం చేసే మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చిందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం నాడు చిట్యాల మండల కేంద్రంలో 89వ అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా రైతు సంఘం జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 13 నెలలపాటు రైతుల యొక్క తీవ్ర వీరోచితమైన పోరాటాల ద్వారా సుమారు 762మంది ప్రాణాలు అర్పించిన అనంతరం మోడీ ప్రభుత్వందిగొచ్చి ఈ చట్టాలను వాయిదా వేస్తున్నామని పార్లమెంట్ సాక్షిగా చెప్పినా ఆచరణలో వ్యవసాయాన్ని రైతులకు దూరం చేసే విధంగా తన విధానాలను కొనసాగిస్తున్నారని విమర్శించారు. రైతాంగానికి ఎరువులు, విత్తనాలు, విద్యుత్తు, సాగునీరు, పండించిన పంటకు మార్కెటింగ్ గిట్టుబాటు ధర అందుబాటులో లేకుండా చేసి పెద్ద పెద్ద కమతాలతో వేల ఎకరాలతో కార్పోరేట్ వ్యవసాయ రంగాన్ని సృష్టించడం కోసం ఈ చట్టాలను తీసుకొస్తున్నారని ఇవి గ్రామీణ ప్రాంతంలో రైతులను భూములు కోల్పోయే విధంగా వ్యవసాయానికి దూరమయ్యే విధంగా చేస్తాయని అందుకే రైతాంగం తీవ్రంగా ఈ చట్టాలను వ్యతిరేకిస్తున్నారని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారిన ఇదే చట్టాలను అమలు చేయడానికి పూనుకోకుండా సమగ్ర వ్యవసాయ విధానాన్ని రూపొందించి రైతులకు పంటలు గిట్టుబాటు అయ్యే విధంగా వ్యవసాయ రంగాన్ని పరిశ్రమలాగా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి చేసి రైతాంగాన్ని ప్రజల్ని ఆదుకోవాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీ అమలు కోసం రైతు భరోసా పంట రుణమాఫీ పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన రైతులందరికీ మాఫీ చేయాలని అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులతో పాటు పంటలు ఎండిపోయినటువంటి రైతులను కూడా ఆదుకోవాలని సన్నరకం దొడ్డు రకం దాన్యానికి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నరసింహ, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, రైతుసంఘం మండల అధ్యక్షుడు బొబ్బల సుధాకర్ రెడ్డి, రాములు, మండల నాయకులు రూపని ఇద్దయ్య, బెల్జ మల్లయ్య, నలపరాజుశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగారంలో ప్రారంభమైన కోట మైసమ్మ పండుగ వేడుకలు




మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం గ్రామంలో కోట మైసమ్మ (కోట బురుజు) పండుగ వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభం అయినాయి. ఈ సందర్భంగా కోట మైసమ్మ బురుజు వద్ద గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డప్పు చప్పులతో, బ్యాండ్ మేలాతో అంగరంగ వైభవంగా గ్రామ దేవతలకు మామిడి తోరణాలు(దొర్న పాకు) కట్టారు.అనంతరం కోట మైసమ్మ బలిహారాన్ని గ్రామంలో ఊరేగింపుగా ప్రతి ఇంటికి తిప్పగా గ్రామస్తులు హారతి పట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఉప్పునూతల రమేష్, జిల్లా వెంకటేశ్వర్లు, తాజా మాజీ ఉప సర్పంచ్ వట్టి వెంకట్ రెడ్డి, గ్రామస్తులు సోమగోని రమేష్, కట్టుముల్ల వెంకట్ రెడ్డి, కుంభం సురేందర్ రెడ్డి, బోజ్జ సురేందర్ రెడ్డి, కోడి అర్జున్, కట్ట సుధీర్ రెడ్డి, కుంభం రామ్ రెడ్డి, నేరేటీ నగేష్, మునుగోటి వెంకన్న, అవునూరి స్వామి, నకిరికంటి రాములు, పిట్టల రఘు, అవునూరి శంకర్ ప్రసాద్, నేరటీ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వనజీవి రామయ్య మరణం పర్యావరణ పచ్చదనానికి తీరని లోటు



భువనగిరి, మేజర్‌న్యూస్ : వనజీవి రామాయ్యకు ఘన నివాళులు అర్పించిన పర్యావరణ ప్రేమికులు ఆత్మకూర్ (యం) మండల కేంద్రంలో ఖమ్మంలో మరణించిన ప్రకృతి ప్రేమికులు పద్మశ్రీ వనజీవి రామయ్య చిత్ర పటానికి పర్యావరణ ప్రేమికులు ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన జీవితంలో కోటికి పైగా మొక్కలు నాటి పచ్చదనానికి నిలువెత్తు రూపం అయినా పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య మరణం బాధాకరం అని భవిష్యత్ తరాలు బాగుండాలనే తపన, తాపత్రయం పల్లెలు, పట్టణాలు, రహదారులు పచ్చదనంతో నిత్యం నిండుగా కనిపించాలని వయసుతో నిమిత్తం లేకుండా కోటికి పైగా మొక్కలు నాటిన వనజీవి రామయ్య గారి మరణం పర్యావరణ పచ్చదనానికి తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రకృతి ప్రేమికులు నల్ల చంద్ర స్వామి మాదిగ, కానుగంటి శ్రీశైలం, ఎలిమినేటి నగేష్, కౌకుంట్ల మధు సూదన్ రెడ్డి, పైళ్ల పద్మారెడ్డి, శ్రీధర్, కసరాబోయిన సత్తయ్య, బత్తిని నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# విజ్ఞాన్ ప్రవేశపరీక్ష వీశాట్-2025 ఫేజ్-1 ఫలితాలు విడుదల

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్

## ఏప్రిల్ 16 నుంచి 20 వరకు కౌన్సిలింగ్ ప్రారంభం




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్ యూనివర్సిటీ ఆఫ్ క్యాంపస్‌లలో బీటెక్, బీఫార్మసీ, బీఎస్సీ అగ్రికల్చరల్, ఫార్మా-డీ ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా నిర్వహించిన వీశాట్-2025 ఫేజ్-1 (విజ్ఞాన్ స్కోలాస్టిక్ యాప్టిట్యూడ్ టెస్ట్)కు ఈ ఏడాది అనూహ్య స్పందన లభించిందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా వీశాట్-2025 ఫేజ్-1 ప్రవేశ పరీక్ష ఫలితాలను శనివారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ మాట్లాడుతూ వీశాట్-2025 ఫేజ్-1 ప్రవేశ పరీక్షను ఈ సంవత్సరం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారానే నిర్వహించామన్నారు. ఏపీ, తెలంగాణతోపాటు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి విద్యార్థులు వీశాట్‌కు హాజరైనట్లు చెప్పారు. 85 శాతానికిపైగా విద్యార్థులకు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు కల్పించడం, పరిశోధనల్లో సత్తా చాటుతుండటంలాంటి అరుదైన విజయాంశాల వల్లనే విద్యార్థులు, తల్లిదండ్రులకు తమ యూనివర్సిటీపై ఆదరణ మరింత పెరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. వీశాట్-2025 ర్యాంకులతో పాటు జేఈఈ మెయిన్స్ ఫలితాలు, ఎంసెట్ ర్యాంకులు, ఇంటర్మీడియట్ మార్కులను కూడా పరిగణలోనికి తీసుకుంటామని పేర్కొన్నారు. వీశాట్‌లో 1 నుంచి 50 లోపు ర్యాంకులు సాధించిన వారికి 50% స్కాలర్‌షిప్, 51 నుంచి 200లోపు ర్యాంకులు సాధించిన వారికి 25% స్కాలర్‌షిప్, 201 నుంచి 2000లోపు ర్యాంకులు సాధించిన వారికి 10% స్కాలర్‌షిప్‌ను నాలుగు సంవత్సరాల పాటు అందజేస్తామని వెల్లడించారు. గుంటూరు, హైదరాబాద్ క్యాంపస్ యూనివర్సిటీలో ప్రవేశాల కోసమై ఏప్రిల్ 16 నుంచి 20 వరకు మొదటి కౌన్సిలిగ్ నిర్వహిస్తున్నామని తెలియజేసారు. ఇంటర్‌లో 970కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు 50% స్కాలర్‌షిప్, 950 నుంచి 969 మార్కులు సాధించిన విద్యార్థులకు 25% స్కాలర్‌షిప్స్, 920 నుంచి 949 మార్కులు సాధించిన విద్యార్థులకు 10% స్కాలర్‌షిప్ అందజేస్తామని తెలియజేసారు. జేఈఈ మెయిన్స్‌లో 95కి పైగా పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 75% స్కాలర్‌షిప్, 89 నుంచి 94.9 పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 50% స్కాలర్‌షిప్, 80 నుంచి 88.9% పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 25% స్కాలర్‌షిప్, 70 నుంచి 79.9 పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 10% స్కాలర్‌షిప్ అందజేస్తామన్నారు. ఈ నెల 16 నుంచి 20వ తారీఖు వరకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ, హైదరాబాద్ ఆఫ్ క్యాంపస్‌లలో బీటెక్, బీఫార్మసీ, ఫార్మా-డీ బీఎస్సీ అగ్రికల్చర్ సైన్స్ ప్రవేశాల కౌన్సిలింగ్‌ను ప్రారంభిస్తున్నామని తెలియజేసారు. వీశాట్ ఫేజ్-2 ప్రవేశ పరీక్షలను ఏప్రిల్ 13 నుంచి 30వ తారీఖు వరకు నిర్వహించనున్నామని వెల్లడించారు.

***తొలి పది ర్యాంకులు వీరికే***

విజ్ఞాన్స్ యూనివర్సిటీ డీన్ అడ్మిషన్స్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్ మాట్లాడుతూ వీశాట్‌లో తొలి పది ర్యాంకులు సాధించిన విద్యార్థుల వివరాలను వెల్లడించారు. వీశాట్-2025 ప్రవేశ పరీక్ష ఫలితాలు యూనివర్సిటీ వెబ్‌సైట్ %https://vignan.ac.in/vsatresult%/ కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే విద్యార్థుల సెల్‌ఫోన్లకు ర్యాంకులు వివరాలను పంపిస్తామని తెలియజేసారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు 1.కే.రవితేజ (అనంతపురం), 2.నాగేండ్ల సస్వత్ ప్రణయ్ (నరసరావుపేట), 3.ఆర్.సాయి తేజ ( వరంగల్), 4.కే.మహేష్ (విశాఖపట్నం), 5.కే.ప్రియతం కార్తీక్ (విజయవాడ) 6. ఏ.సాయి సంతోష్ రామ్ (ఏలూరు), 7.కొప్పుల హర్షిల్ (క్రిష్ణ జిల్లా), 8.ఏ.దేవి శ్రీ చరిత్ (మార్టూరు), 9.షేక్ సమీర్ బాబు (గుంటూరు), 10.యూ.డోలామణి సత్య నాగ శంకర్ (రాజోలు, ఈస్ట్‌గోదావరి జిల్లా)

***ప్రపంచస్థాయి వసతులు***

విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ మాట్లాడుతూ తమ యూనివర్సిటీ విద్యార్థులను ప్రపంచస్థాయి నిపుణులుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ సంస్థలైన మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్, టీసీఎస్‌లతో తమకు అంశాల వారీగా ప్రత్యేక అవగాహన ఒప్పందాలు ఉన్నాయన్నారు. అంతర్జాతీయ యూనివర్సిటీలతో పరస్పర ఒప్పందాలు ఉండటం వల్ల తమ విద్యార్థులను అంతర్జాతీయ పోటీకి ధీటుగా తయారు చేస్తున్నామని తెలిపారు. అందుకే తమ విద్యార్థులు అంతర్జాతీయ కంపెనీల్లో పెద్ద పెద్ద ఉద్యోగాలు సాధిస్తున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, డీన్ అడ్మిషన్స్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్, డెప్యూటీ రిజిస్ట్రార్, డైరక్టర్ అడ్మిషన్స్ అప్పారి గౌరీశంకర్‌రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

# కూతురు కులాంతర వివాహం చేసుకోవడంతో తండ్రి ఆత్మహత్య



చిట్యాల, మేజర్‌న్యూస్ : కూతురు కులాంతర వివాహం చేసుకుందనే మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తండ్రి మరణించిన సంఘటన చిట్యాల పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల పట్టణంలోని పెద్దబావిగూడెం ప్రాంతానికి చెందిన రెమిడాల గట్టయ్య 45 సంవత్సరాలు కుమార్తె గత కొంతకాలంగా వేరే కులానికి సంబంధించిన వ్యక్తితో ప్రేమ వ్యవహారం నడిపి మార్చి 8వ తేదీన ఇంటి నుండి వెళ్లి కులాంతర వివాహం చేసుకొవటంతో మనస్థాపం చెందిన గట్టయ్య పురుగుల మందు సేవించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మరణించడంతో గట్టయ్య బంధుమిత్రులు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. దీంతో చిట్యాల పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి నల్లగొండ ఎస్పీ దగ్గర కులాంతర వివాహం చేసుకున్న జంట రక్షణ కల్పించాలని కోరుతూ ఫిర్యాదు చేశారు అప్పటినుండి మా కుమార్తెతో ఒకసారి మాట్లాడడానికి అవకాశం కల్పించాలని పలుమార్లు పోలీస్ శాఖ అధికారుల చుట్టూ గట్టయ్య కుటుంబ సభ్యులు తిరిగిన ఎలాంటి ఫలితం లేకపోవడంతో మనస్థాపానికి గురైన గట్టయ్య పురుగుల మందు సేవించినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఆందోళనకారులను శాంతింప చేయడానికి పోలీసులు శ్రమించాల్సి వచ్చింది.

# బిఆర్‌ఎస్‌వి పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శనివారం యాదగిరిగుట్టలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి  నివాసంలో ఈ నెల 27 న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్‌ఎస్‌వి యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన రాయగిరి నుండి యాదాద్రి లక్ష్మి నర్సింహా స్వామి పాధాల వరకు నిర్వహించే పాదయాత్ర పోస్టర్ అవిష్కరించటం జరిగింది. ఈ పాదయాత్ర ప్రారంభానికి ముఖ్య అతిధులుగా మాజీ మంత్రివర్యులు జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, పైళ్ళ శేఖర్ రెడ్డి, గాధరి కిషోర్, బూడిద బిక్షమయ్య గౌడ్, జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు తుంగ బాలు, మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి హాజరు కానున్నారని అని జిల్లా కొర్డినెటర్స్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, ఒగ్గు శివ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్‌వి ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు ర్యాకల రమేష్ యాదవ్, బెజ్జరబోయిన మహేష్, పశ్చిమట్ల వంశీ, కంకల మహేష్, ఏర్పుల అరవింద్, గడ్డం సతీష్, మున్నా, అకిరెడ్డి శ్రవణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

***రాజపేట :*** ఈనెల 27వ తేదీన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆధ్వర్యంలో  వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు రాజాపేట మండలం నుండి  ఎత్తున పార్టీ శ్రేణులు కదలి రావాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. చలో వరంగల్ వాల్ పోస్టర్‌ను శనివారం రాజపేట మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్,మండల పార్టీ సెక్రెటరీ భాస్కర్ గౌడ్,గుంటి మధుసూదన్ రెడ్డి,ఠాగూర్ ప్రమోద్ సింగ్, ఎర్ర గోకుల జస్వంత్, పల్లె సంతోష్ గౌడ్,గోపగాని యాదగిరి గౌడ్, బెడిదే వీరేశం, కట్కం స్వామి, ఏమ్మా భాస్కర్, గొల్లూరి శ్రీకాంత్,షాగర్ల పరమేష్, గోపగాని శ్రీనాథ్, గంధమల సురేష్, అబ్దుల్ ఆబిద్ పాల్గొన్నారు.

***భువనగిరి :*** బిఆర్ఎస్ పార్టీ 25 వసంతంలోకి అడుగుపెడుతున్న  సందర్భంగా ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే బిఆర్ఎస్ భారీ భహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర బిఆర్‌ఎస్‌వి పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ఈ పాదయాత్రను జయప్రదం చేయగలరు అని కోరారు. బిఆర్‌ఎస్‌వి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఒగ్గు శివ కుమార్, దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యములో ఈ నెల 14వ తేదీన రాయగిరి నుంచి యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వద్ద వరకు బిఆర్‌ఎస్‌వి పాదయాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను భువనగిరిమాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత-మహేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్గొండ జిల్లా  అభివృద్ధి ప్రధాత మాజీ మంత్రివర్యులు సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేచున్నారు. మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర స్థాయి నాయకులు, బిఆర్‌ఎస్‌వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తుంగ బాలు, బిఆర్‌ఎస్‌వి రాష్ట్ర కమిటితో, పాటు స్థానిక బిఆర్‌ఎస్‌వి నాయకులు, పార్టీ నాయకులు వేలాదిగా పాల్గొని, ఈ మహాపాద యాత్రను విజయవతం చేయగలరు అని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గం ఉపాధ్యక్షుడు ఎండి మున్నా, ఏర్పుల అరవింద్,ఆలేరు నియోజకవర్గం బిఆర్‌ఎస్‌వి ఇంచార్జి రకాల రమేష్, బిఆర్‌ఎస్‌వి భువనగిరి మండల అధ్యక్షులు కనకాల మహేష్, బిఆర్‌ఎస్‌వి బీబీనగర్ మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్, బిఆర్‌ఎస్‌వి నాయకులు కడెం కిరణ్, ఆకుల సాయి కుమార్, బెచ్చబోయిన మహేష్, గడ్డం సతీష్, అక్కిరెడ్డి శ్రావణ్, కొంగరి పవన్,పల్లెపాటి నరసింహ, కొంగల వంశీ తదితరులు పాల్గొన్నారు.

***గుర్రంపోడ్ :*** ఈ నెల 27న వరంగల్ రజతోత్సవ బహిరంగ సభ భాగంగా నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ పిలుపుమేరకు గుర్రంపోడు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నాగుల వంచ తిరుపతి రావు ఆధ్వర్యంలో కాచారంలో సభ గోడ పత్రిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల సీనియర్ నాయకులు మేకల వెంకటరెడ్డి, కాసర్ల రాములు, నాగులవంచ నాగేశ్వరరావు, ఇనుపాముల రామారావు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి కాసిం చాంద్ పాషా, ఎండి నజీర్, పులమోని సైదులు, నల్ల చిన్న శంకర్, ఎండి ఇబ్రహీం, షేక్ షహీర్, షేక్ బుడం సాబ్, మేడి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

## - గ్రామాల అభివృద్దే ప్రజా పాలన ప్రభుత్వ ద్వేయం

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

## బొందుగుల గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బీర్ల, మాజీ మంత్రి మోత్కుపల్లి

రాజపేట, మేజర్‌న్యూస్ : గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ద్వేయమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. శనివారం రాజపేట మండలంలోని పాముకుంట, మల్లగూడెం, సింగారం, బూరుగుపల్లి, బొందుగుల పలు గ్రామాల్లో ఆయన పర్యటింసీచారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, దేశంలో ఎక్కడలేని విధంగా నిరుపేదలకు సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అనంతరం బొందుగుల గ్రామంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులుతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బుడిగే పెంటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు బల్ల యాదేశ్ నేత, ఇంజ నరేష్, బల్ల మహేష్, బల్ద శ్రీకాంత్, కళ్లెం పాండు,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చాట్ల ముత్తయ్య జీవితం స్ఫూర్తి దాయకం

## నీతికి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం ఆయన జీవితం

## చాట్ల ముత్తయ్య సంతాప సభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు



మోతే, మేజర్‌న్యూస్ : చాట్ల ముత్తయ్య జీవితం స్ఫూర్తిదాయకంమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. శని వారం రావి పహాడ్ గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు చాట్ల ముత్తయ్య సంతాప సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అనేక పోరాటాలకు త్యాగాలకు నిలయమైన రావి పహాడ్ గ్రామంలో సామాన్య దళిత వ్యవసాయ కార్మిక కుటుంబంలో పుట్టిన చాట్ల ముత్తయ్య తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసంపని గొప్ప నేత అని అన్నారు. చదువు లేకున్నాపార్టీ నిర్ణయాలను,విధానాలనుతూచా తప్పకుండాఅమలు చేశారని అన్నారు. ఎన్ని నిర్బంధాలు వచ్చిన, ఆటంకాలు వచ్చిన నికార్సైన కమ్యూనిస్టుగా జీవించారన్నారు. రావి పహాడ్ గ్రామంలో శత్రువుల దాడులను ఎదుర్కొని గ్రామంలో ఎర్ర జెండాను నిలబెట్టడంలో ముత్తయ్య ప్రముఖ పాత్ర పోషించారని గుర్తు చేశారు. పార్టీలో చీలికలు వచ్చినప్పుడు సైతం సిపిఎం వైపు నిలిచి పార్టీని కంటికి రెప్పలా కాపాడిన త్యాగశీలి చాట్ల ముత్తయ్య అన్నారు. అనారోగ్యం లోనూచురుకుగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూవారి కుటుంబాన్ని కుమారులను, బిడ్డల ను, అల్లులను ఉద్యమానికి అండ దండలుగా ఉండే విధంగా కృషిచేశారన్నారు. నీతి, నిజాయితీగా పని చేస్తూగ్రామంలో వచ్చినప్రజా సమస్యలను నిక్కచ్చిగా మాట్లాడివాటిని సామరస్యంగా పరిష్కరిం చడంలో చాట్ల ముత్తయ్య కృషి మరువలేనిదని అన్నారు. ఎన్నో ప్రలోభాలకు గురై పార్టీలు మారుతున్న ఈ రోజుల్లో తాను నమ్మిన సిద్ధాంతానికి నిలబడికడదాకా కమ్యూ నిస్టు యోధు డుగా నిలబడిఆ గ్రామ ప్రజల మనసులను చురగున్న మంచి వ్యక్తిత్వం కలిగిన మహనీయుడు ముత్తయ్య అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఎర్ర జెండా వారసత్వాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం సైదులు, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి బత్తుల సుధాకర్, జిల్లా కార్యదర్శిసిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సోమగాని మల్లయ్య, సిపిఎం శాఖ కార్యదర్శి ఎర్రబోయిన మాల్సూర్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వెలుగు మధు, సిపిఎం పార్టీ గ్రామ శాఖ నాయకులు పొడపంగి ఈదయ్య, కొప్పు ఎంకన్న, ములకల పల్లి మాల్సూర్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొజ్జ శ్రీను, బత్తులతి రుమలేష్, కుటుంబ సభ్యులు బుచ్చిబాబు, చాట్ల మధు, చంటి, కూతురు శోభారాణి పాల్గొన్నారు.

# స్వర్ణగిరిలో హనుమంత వాహన సేవ



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్ర భాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంత రం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయ న మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్ప మాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రంలో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు, పసుపు, సుగంధ ద్రవ్యాల తో వేదమంత్రోచ్చారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళ హారతులు సమర్పించారు. స్వర్ణగిరి క్షేత్రం హనుమాన్ విజయోత్సవంతో పులకించింది. ఉదయం 9.00 గంటలకు క్షేత్ర పాలకుడైన కార్యసిద్ధి హనుమాన్ సన్నిధి యందు విశేష నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం 27 అడుగుల కార్యసిద్ధి హనుమంతుల వారి మూల విరాట్ మూర్తికి మహా క్షీరాభిషేకం లక్ష తమలపాకులతో అర్చన నిర్వహించారు. అనం తరం మన్యుసూక్త హోమం నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాం బరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశు లైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6.00 గంటలకు శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ రామ చంద్రులవారికి హనుమంత వాహన సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీమాన్ మానేపల్లి రామారావు, మురళీకృష్ణ, గోపి కృష్ణ దంపతులు కుటుంబం సమేతంగా పాల్గొన్నారు. జై శ్రీ రామ్ నినాదలతో స్వర్ణగిరి మార్మోగి పోయింది. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రో చ్చారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులు సమర్పించారు భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ఘనంగా చోటా స్కూల్ వార్షికోత్సవం

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః పట్టణంలోని శివాజీనగర్ గల చోటా పాఠశాల వార్షికోత్సవ ంను శనివారం ఘనంగా నిర్వహించారు. 9వ వార్డు మాజీ కౌన్సిలర్ దండ హిమబిందుఅరుణ్ జ్యోతిప్రజ్వలన చేసి వార్షికోత్సవాన్ని వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా ర్థులు పాఠశాలస్థాయి నుండే క్రమశిక్షణ అలవర్చుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకరావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

## - ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి





మునగాల, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం మునగాల మండల కేంద్రంలో రూ. 156 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీహెచ్‌సీలో రోగులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశిం చారు. రోగులకు అవసరమైన మందులు, సౌకర్యలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి కోటాచలంను అడిగి పలు విషయాలు తెలుసుకున్నారు. అనంతరం దవాఖానలోని వార్డులను పరిశీలించారు. వారి వెంట డీఎంహెచ్‌వో కోటాచలం. ఆర్డిఓ సూర్యనారాయణ. మునగాల తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, వైద్యులు, సిబ్బంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నల్లపాటి శ్రీనివాస్, జానకి రెడ్డి, యుగంధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ఎమ్మెల్యే

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ నిరుపేదలకు అండగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉన్నారని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ అన్నారు. మండలంలో పలువురు అనారోగ్యానికి గురై ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవతో మంజూరైన చెక్కులను శనివారం లబ్ధిదారులకు అందజేశారు. వట్టిపల్లి గ్రామానికి చెందిన సోమయ్య 31000, మర్రిగూడ గ్రామానికి చెందిన అలివేలు 28,000, కొండాపురం యశోద 60,000, కమ్మగూడ గ్రామానికి చెందిన జోజప్ప 28500, బీమనపల్లి గ్రామానికి చెందిన ఓర్సు నగేష్ 48000 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్ రావు, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మాజీ జడ్పీటీసీ, పాశం సురేందర్ రెడ్డి,మేతరీ యాదయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, మర్రిగూడ మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, మార్కెట్ డైరెక్టర్ గంట మల్లేష్, గ్రామశాఖ అధ్యక్షులు, పొనుగోటి శేఖర్, మాజీ సర్పంచ్ జంగిలి లక్ష్మిప్రసన్న రవి, పాక నాగేష్, ఉప్పునుతుల మల్లయ్య, మాజీ ఎంపీటీసీలు ఎర్పుల శ్రీశైలం, మారనేని ప్రశాంత్, గ్యార మల్లయ్య, మాధగోని శ్రీనివాస్, గ్యార వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

